RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :02 సంచిక :02 పేజీలు : 6 సోమవారం 26 మే 2025

## ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణప్రభుత్వ



ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి గుడ్ న్యూస్ అందబోతుంది. ప్రభుత్వం వచ్చే నెల రెండో తేదీ దీనిపై ప్రకనట చేయనున్నట్లు ప్రచారం జరుగుతుంది.జూన్ రెండో తేదీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కావడంతో ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏను విడుదల చేయాలని నిర్ణయించినట్లు అధికారిక వర్గాల ద్వారా సమాచారం అందింది. పెండింగ్ లో ఉన్న డీఏలలో ఒకదానిని ఆరోజు విడుదల చేస్తాని చెబుతున్నారు. దీంతో పాటు ఇప్పటి వరకూ పదవీ విరమణ చేసిన వారికి రావాల్సిన ప్రయోజనాలు కూడా అందించనున్నారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద పదవీ విరమణ చేసిన వారికి చెల్లించాల్సిన ఎనిమిది వేల కోట్ల రూపాయలకు సంబంధించిన ఫైలు ఉందని కూడా చెప్పారు. ఆ ఫైల్ ను ముఖ్యమంత్రి క్లియర్ చేసే అవకాశముందని చెబుతున్నారు. దీనివల్ల పదవీ విరమణ పొందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు బకాయిలు పూర్తిగా వచ్చే నెలలో అందుతాయని ఆశతో ఉన్నారు. దీంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ ను విడుదల చేయనున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనాలు అందిండచం ద్వారా వారికి కూడా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వం చూస్తుంది.

## నాలుగు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు..




SCHEDULE FOR BYE-ELECTION

| Poll Events | Date and Day |
|---|---|
| Date of Issue of Gazette Notification | 26th May, 2025 (Monday) |
| Last date for making of nominations | 2nd June, 2025 (Monday) |
| The date for the scrutiny of nominations | 3rd June, 2025 (Tuesday) |
| The last date for the withdrawal of candidatures | 5th June, 2025 (Thursday) |
| **Date of Poll** | **19th June, 2025 (Thursday)** |
| **Date of Counting of Votes** | **23rd June, 2025 (Monday)** |
| Date before which election shall be completed | 25th June, 2025 (Wednesday) |

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రాల్లోని ఐదు అసెంబ్లీ స్థానాలకు జూన్ 19న ఉపఎన్నికలుజరుగుతాయని ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీఐ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారంజూన్ 19న పోలింగ్ జరుగుతుందిమే 26న నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది. నామినేషన్ల దాఖలు చేయడానికి చివరి తేదీ జూన్ 2, మరుసటి రోజు పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ జూన్ 5. ఓట్ల లెక్కింపు జూన్ 23న జరుగుతుంది.గుజరాత్‌లో రెండు అసెంబ్లీ స్థానాలకు, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లలో ఒక్కొక్క అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతాయి. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఉప ఎన్నికల్లో ఈవీఎంలు, వీవీపీఏటీలనుఉపయోగించాలని నిర్ణయించినట్లు ఈసీఐ తెలిపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే సోలంకి మరణం తరువాత కాడి స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. సిట్టింగ్ సభ్యుడు భయానీ భూపేంద్రభాయ్ గండుభాయ్ రాజీనామా కారణంగా రాష్ట్రంలోని విశావదర్ స్థానానికి మరో ఉప ఎన్నిక జరుగుతోంది

## కేటీఆర్, కేసీఆర్ భేటీ..

### కవిత లేఖ, కాళేశ్వరం నోటీసులపై కీలక చర్చలు



మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎస్ పార్టీలో పెరుగుతున్న అంతర్గత కలహాల నడుమ, ఎమ్మెల్సీ కవిత తన తండ్రి కేసీఆర్‌కు రాసిన లేఖ వెలుగులోకి రావడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది.నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కేసీఆర్‌ను కలిసేందుకు ఎర్రవల్లి ఫాం హౌస్‌కి వెళ్లినట్లు సమాచారం. ఈ భేటీలో కవిత లేఖతో పాటు, ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి ఆరోపణలపై వచ్చిన నోటీసుల అంశాలను చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఈ నేపథ్యంలో ఎల్కతుర్తి సభ అనంతరం కవిత తన తండ్రికి రాసిన లేఖ, ఆ సభలో కనిపించిన పాజిటివ్, నెగిటివ్ అంశాలు, పార్టీ నేతల చుట్టూ 'దెయ్యాల' ఉన్నారన్న వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి.

## 'రోహిణి కార్తెలో జోరు వర్షాలు"..

మన సాక్షి గొంతుక డెస్క్ "రోహిణి కార్తెలో రోళ్లు పగిలే ఎండలు ఉంటాయి" అనే నానుడి మన మైండ్‌లో నాటుకుపోయింది. ఈసారి నెలకొన్న విభిన్న వాతావరణ పరిస్థితులను చూస్తుంటే..నానుడికి కాలం చెల్లింది అనిపిస్తోంది. ఈరోజు(మే 25న) రోహిణి కార్తె ప్రారంభమైంది. అయితే రోళ్లు పగిలే రేంజులో భగ్గుమనే ఎండలేం లేవు. అంతటా కూల్‌గా ఉంది. జనం రిలాక్స్‌డ్‌గా ఫీలవుతున్నారు. ఈ సారి వేసవికాలం కూడా వర్షాకాలాన్ని తలపిస్తోంది. మే నెల మొదలైనప్పటి నుంచి అడపాదడపా వానలు పడుతూనే ఉన్నాయి. దీంతో ఈదఫా మే నెలలో జనం ఎండల జంకు లేకుండా గడిపారు.




## జలదోపిడీ మళ్లీ మొదలైంది



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ సాగునీటి ప్రయోజనాలు కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు.ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన జలదోపిడి మళ్ళీ ఇప్పుడు మొదలైంది. 200 టీఎంసీల గోదావరి జలాలను తరలించుకుపోయే కుట్ర జరుగుతోందని హరీశ్ రావు అన్నారు.గోదావరి పై తెలంగాణ ప్రాజెక్టులు చేపడితే ఎందుకు అడ్డుకుంటున్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు అడ్డుపడుతూ ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు అనేక లేఖలు రాశారు. ఏ ఒక్క అనుమతి లేకుండానే ఆంధ్రప్రదేశ్ బనకచర్ల ప్రాజెక్టును చేపట్టింది. తెలంగాణకు ఇంత నష్టం జరుగుతుంటే రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమి చేస్తున్నారంటూ హరీశ్ రావు ప్రశ్నించారు. మన నీళ్లను ఆంధ్రప్రదేశ్ తీసుకెళ్తుంటే కాంగ్రెస్ ఎంపీలు, బీజేపీ ఎంపీలు మాట్లాడటం లేదు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు భాధ్యత లేదా..? మీకు పదవులే ముఖ్యమా.. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు పట్టవా..? అని హరీశ్ రావు ప్రశ్నించారు

## ప్రారంభమైన రేషన్ కార్డు సేవలు




మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీలోకొత్త రేషన్ కార్డులకు సంబంధించి దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా వాట్సాప్ గవర్నెన్స్ రూపంలో రేషన్ కార్డుల సేవలు ప్రారంభం అయ్యాయి. 9552300009 నంబర్ కు హాయ్ అనే మెసేజ్ చేస్తే సేవలను ఎంచుకోవాలని ఆప్షన్ వస్తుంది. అటు తరువాత మీరు పౌర సేవలు, సివిల్ సప్లై సేవలపై క్లిక్ చేయాలి. ఇలా చేశాక దీపం స్థితి, రైస్ డ్రా, ఈ కేవైసీ, రైస్ కార్డుల సమర్పణ, ఆధార్ సీడింగ్, కార్డు విభజన వంటి ఎనిమిది సేవలు కనిపిస్తాయి. వీటిలో అన్ని వివరాలు నమోదు చేసి వాట్సాప్ ద్వారానే రేషన్ కార్డులకు అప్లై చేసుకోవచ్చు. అయితే రేషన్ కార్డులో మార్పులు చేసుకోవడం, ఇతర సేవలకు దరఖాస్తు చేసుకోవచ్చు. కానీ కొత్త రైస్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే ఆప్షన్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రక్తదానం చేయడం వల్ల ప్రాణాలే కాపాడొచ్చు

## షాద్‌నగర్‌లో 4కే ఫిట్నెస్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం : మధుకర్ రెడ్డి

## యువత, ఫిట్‌నెస్ ప్రియులు, సంఘ సేవకులు భారీగా హాజరు




షాద్‌నగర్, మే 25 (మన సాక్షి గొంతుక): రక్త కొరత వల్ల ఎంతోమంది అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, షాద్‌నగర్‌లోని 4కే ఫిట్నెస్ క్లబ్ ఒక మంచి పనికి శ్రీకారం చుట్టింది. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి ఆధ్వర్యంలో, ఫిట్నెస్ క్లబ్ నిర్వాహకుడు మధుకర్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ"ఒక వ్యక్తి ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదు. ప్రతి ఒక్కరు ఏడాదికి కనీసం ఒక్కసారి అయినా రక్తదానం చేస్తే రాష్ట్రంలో రక్త కొరత సమస్య నివారించవచ్చు. ఈ కార్యక్రమం మా బాధ్యతను గుర్తుచేస్తోంది" అన్నారు. ఈ శిబిరంలో సేకరించిన రక్తాన్ని తలసీమియా రోగులు, రోడ్డు ప్రమాదాల బాధితులు, అత్యవసర శస్త్రచికిత్సల కోసం ఎదురుచూస్తున్న వారికి అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకుడు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ "సామాజిక సేవకు యువత ముందుండాలి. 4కే ఫిట్నెస్ క్లబ్ చేసిన ఈ మంచి కార్యక్రమం ప్రతీ యువకుడికి ప్రేరణ కలిగించాలి. ఇది ప్రశంసనీయ చర్య" అని తెలిపారు. పాల్గొన్న వారు. రఘువీర్ రెడ్డి, ముక్తేశ్వర, వంశీ గౌడ్, వేణు గోపాల్, కోట భరత్, హాజిపల్లి నవీన్, కుర్వగడ్డ భాను, మధుసూదన్ రెడ్డి, ఉదయ్ గని, పీకేపీ, సాయి, అజ్మీర్, రఫీక్, సాత్విక్, సురేష్, చరణ్, కృష్ణమోహన్, సతీష్ తదితరులు.

## ఆదివారం నుండి రోహిణి కార్తె ప్రారంభం..



మన సాక్షి గొంతుక/మల్యాల ప్రతినిధి నేరెళ్ల శ్రీనివాస్ రోహిణి కార్తె వచ్చింది అంటే వామ్మో రోహిణి కార్తెలో ఎండలకు రోళ్ళు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి మనలో మెదలాడుతూ ఉంటుంది. నిజమే మరి ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తోలి రోజులలో కొద్ది కొద్దికగా ఉగాది నుండి తాపం పెరుగుతుంది. దిన దిన ప్రవర్ధనమానంగా సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని మనకు చూపిస్తాడు. మాములుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి. మరి ఈ సంవత్సరం రోహిణి కార్తె ఏలా ఉంటుందో గమనిద్దాం. తేదీ. ఈ సంవత్సరం రోహిణి కార్తే మే 25 న ప్రారంభమై జూన్ 8 వరకు రోహిణి కార్తె ఉంటుంది. రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు , ఎండ తీవ్రతలు , అగ్ని ప్రమాదాలు , ఉక్కపోతలు ఉంటాయి. ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్య తగు శ్రద్దలు తీసుకోవాలి. ఎక్కువ మట్టికుండ నీళ్ళు త్రాగడం ,మజ్జిగా , పండ్ల రసాలు , కొబ్బరినీళ్ళు , నిమ్మరసం , రాగి జావ , ఫలుదా లాంటివిఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది కొంత ఉపశమనం లభిస్తుంది. –మసాలాకు సంబంధించిన ఆహార పదార్థాలు , వేపుళ్ళు , పచ్చళ్ళు , ఎక్కువ ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్థాలు తినకూడదు. నీళ్ళ సౌకర్యం ఉన్నవారు తప్పకుండా రెండు పూటల స్నానం చేయండి. అన్నిరకాల వయస్సు వారు ఎక్కువ కాటన్ దుస్తులు వాడండి , తెల్లని రంగు కల్గినవి , తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే ఉష్ణ తాపం నుండి ఉపశమనం లభిస్తుంది. శారీరక తాపం తగ్గుతుంది. చిన్నపిల్లలకు మీరు ఉండే ఇంటి ఉష్ణోగ్రత తీవ్రతను బట్టి తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చండి. ఎవరైనా సరే ముదురు రంగు దుస్తులు వేయకపోవడం ఉత్తమం. ముఖ్యంగా సాటి జీవులైన పశు , పక్ష్యాదులకు త్రాగడానికి మీరు నివసించే చోట వాటికి నీళ్ళను ఏర్పాటు చేయండి. బాటసారులు ఎవరైనా సరే వాళు ్ళ అడగక పోయిన వాళ్ళ దాహాన్ని తీర్చేందుకు వారికి త్రాగడానికి చల్లటి నీళ్ళను అందివ్వండి, మీకున్న గ్రహభాదలు నివారణకు మార్గమై కొంత ఉపశమనం లభిస్తుంది. వర్షాకాలం, శీతాకాలం ఎలాగైనా గడిపేయొచ్చు కానీ ఎండాకాలంలో వేడిని, ఉక్కబోతను తట్టుకోవడం చాలా కష్టం. గత కొన్నేళ్లుగా వేసవి దెబ్బ మామూలుగా ఉండటం లేదు. ఉపరితల ఆవర్తనాల పుణ్యమా అని ఈ ఏడాది మాత్రం వేసవి నుంచి జాగ్రత్తగా గట్టెక్కేశాం. మేలో ఎండలు ఉంటాయి కానీ ఈ నెలలో సగభాగం వర్షాలతో గడిచిపోయింది. అందరికీ వరుణుడు రిలీఫ్ ఇచ్చినా రైతన్నలకు మాత్రం గోస మిగిల్చాడు. అదే బాధాకరం.



# ఈటలకు బాబయ్య మునక్కాయ రుచి

షాద్ నగర్: మన సాక్షి గొంతుక బీజేపీ మల్కాజిగిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ ఇటీవల షాద్‌నగర్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు, షాద్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అయిన అందే బాబయ్య,ఈటల రాజేందర్‌కు తెలంగాణ సాంప్రదాయ వంటకాలను వడ్డించి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ భోజనంలో తెలంగాణ రుచి ప్రతిబింబంగా మునక్కాయ కూరను ప్రత్యేకంగా వడ్డించారు. ఈ కూరతో పాటు మిగతా వంటకాలు కూడా ఈటలకి స్ఫూర్తిని కలిగేలా ప్రదర్శించారు. ఈ సందర్భంలో బాబయ్యస్థానికత మరియు సంప్రదాయం పెంచుకునేందుకు పాటిస్తున్న విధానాన్ని వివరించారు. ఈటల రాజేందర్ భోజనం చేస్తూ, తెలంగాణ సంప్రదాయ వంటకాల రుచి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు,కార్యకర్తలు ఒకదానికి మరొకరు ఆత్మీయతను అందించారు. ఈ తరహా సంఘటనలు పార్టీకి ఆప్త బంధాలను గట్టిగానే పెంచుతాయని కార్యకర్తలు వ్యాఖ్యానించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండలం సర్వాపూర్ కొత్తపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహన్ని అంబేద్కర్ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, కొత్తూరు నరసయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి,దారం ఆదిరెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి,మ్యాక లక్ష్మణ్,బోట్ల ప్రసాద్ , సంత ప్రకాష్ రెడ్డి, ఆగంతపు వంశీ, కంచర్ల లక్ష్మణ చారి ,సంగని రవి ,హనుమంతు,మిర్త్రి శీను,రమణ పటేల్,బండి రవి, కట్కూరి ప్రశాంత్ , వీరబత్తిని ప్రసాద్, ప్రతాప్, మర్రి లక్ష్మణ్, భీమయ్య శ్రీనివాస్ ,నలువల సంజీవ్, బెజ్జంకి చిన్న దుర్గయ్య, బట్టు విజయ్, నక్క విజయ్,కొత్తూరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల భాస్కర్ కు అంబేద్కర్ యువజన సంఘం ఘన సన్మానం

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన నిర్మాల భాస్కర్ కు దళిత రత్న అవార్డు అందుకున్న సందర్భంగా గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సంకటి రమేష్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి దండోరా ఉద్యమంలో పాల్గొంటూ మూడు దశాబ్దాలుగా మాదిగ జాతికి సేవలు అందిస్తూ ఆ మహనీయులైన బాబు జగ్జీవన్ రామ్,మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో చురుకుగా పాల్గొంటూ అన్నింటిలో ముందుండి పనిచేస్తున్నందుకుగాను దళితరత్న అవార్డును అందుకున్నారనిఇది గర్వకారణం అని కొనియాడారు. అనంతరం నిర్మల భాస్కర్ ని పూలమాల,శాలువా,మెమొంటోతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు నిర్మా లరత్నం,,సంకటి రామచంద్రం,ఆత్మకూరు శ్రీనివాస్,రైట్ ప్రొడక్షన్ మండల నాయకులు నిర్మల రామ్ మల్లయ్య,సంకటి పరుశురాం,గ్యాదరి నరసింహులు,సంకటి పరిషి,చెరుపెల్లి రవి,సంకటి రాములు,సంకటి శ్రీధర్,నిర్మల వినయ్,సంకటి సంపత్ తదితరులు పాల్గొన్నారు. సన్మానించిన ప్రతి ఒక్కరికి భాస్కర్ కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## జెఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియోలో ప్రజాకవి జి.వై.గిరి రాసిన పాట రికార్డింగ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ప్రజాకవి జి.వై.గిరి రచించిన రాబోయే రోజుల్లో అనే అభ్యుదయ గీతాన్ని జనగామలోని జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో లో ఆదివారం రికార్డింగ్ చేశారు. కల్చరల్‌క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) ఆద్వర్యంలో ఛానల్ సిఇఓ,ప్రముఖ గాయకులు జి.కృష్ణ, గాయనిమణులు రేష్మా,మారపాక దేవిక తో కలిసి పాడారు. ప్రముఖ సంగీత దర్శకుడు చిలుమోజు సాయికిరణ్ సంగీతం సమకూర్చారు. ఈ వారం పాట వీడియో చిత్రీకరణ చేసి జూన్ 2 జి.వై.గిరి 21వ వర్ధంతి సందర్భంగా పాటను సిసిసి జనగామ చానెల్ లో అప్లోడ్ చేస్తున్నట్లు మెసేజింగ్ డైరెక్టర్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు అయిలా సొమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి తెలిపారు.



## ఘనంగా నవోదయ ఉన్నత పాఠశాల 2009-10 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలకేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాల 2009-10 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారి బాల్య స్మృతులను నెమరు వేసుకుని ఉల్లాసంగా ఉత్సాహం గా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఉపాధ్యాయులు వద్దిరెడ్డి నరసింహా రెడ్డి,రావుల వెంకట నారాయణ గౌడ్,పన్నాల గోపాల్,మల్లేశం,పూర్వ విద్యార్థులు వెంకట్ రెడ్డి,రేపాక కోటేష్,శివరాజ్,జగపతిబాబు, గాసిరాం,జానీ పాషా,కంచర్ల భవాని,రాజేశ్వరి,దామ కవిత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి...



మన సాక్షి గొంతుక /తోరూర్ మే 25. తొర్రూరు మండలం మడిపెల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన భారత రాజ్యాంగ శిల్పి, మహ నాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో పాటు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి లు మాట్లాడుతూ..డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి జీవితాన్ని, సిద్ధాంతాలను మనం స్మరించుకునే సందర్భం ఇది,రాజ్యాంగ రూపకర్తగా ఆయన అందించిన విలువల బాటలోనే మనం నడవాలి, అని పేర్కొన్నారు.



అంబేద్కర్ చూపించిన దారిలో నడిచినప్పుడే సమాజంలో నిజమైన సమానత్వం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్, డాక్టర్ సోమేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమరాజశేఖర్, తొర్రూరు మాజీ మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య, జనగు సురేందర్ రెడ్డి, దళిత నాయకులు నకరికంటి కొమురయ్య, వేల్పుల వెంకన్న, అంబేద్కర్ సంఘ ప్రతినిధులు సంపత్, కృష్ణ, రమేష్, వేణు, యాకన్న, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 26 మే 2025

## మినీ ట్యాంక్ బ్యాండ్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



మన సాక్షి గొంతుక /తొర్రూర్ మే 25. తొర్రూరు పట్టణంలోని పెద్దచేరువులో జరుగుతున్న మినీ ట్యాంక్ బ్యాండ్ అభివృద్ధి పనులను ఆదివారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, తో కలిసి



పరిశీలించారు,ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాల్లో నడుచుకుంటూ పనులను వివరంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే, కాంట్రాక్టర్లతో నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పెద్దచేరువు మినీ ట్యాంక్ బ్యాండ్ పునరుద్ధరణ పనులు పూర్తయ్యాక తొర్రూరు పట్టణానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ప్రధానంగా భూగర్భ జలాల మట్టానికి ఇది ఎంతో దోహదం చేస్తుంది. వర్షాకాలంలో వచ్చే వరద నీటిని నిల్వ చేసేందుకు ఈ ట్యాంక్ బ్యాండ్ ముఖ్య భూమిక పోషిస్తుంది అని తెలిపారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే చెరువు పరిసర గ్రామాలకు సాగునీటి వనరులు పెరగనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అంతేగాక, మానవ జీవనానికి అవసరమైన నీటి నిల్వలకూ ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణ జరుగుతోందని, వాటి వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి రైతులు ఎంతో లాభపడుతున్నారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తరుణ్ మాజీ మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు పెదగాని సోమయ్య మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ సోమ రాజశేఖర్ ముద్దసాని సురేష్ బిజ్జాల అనిల్ బొమ్మరబోయిన వెంకన్న కాంట్రాక్టర్ చంద్రయ్య మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



మన సాక్షి గొంతుక /తొర్రూరు మే 25. తొర్రూర్ పట్టణ కేంద్రం సాహితీ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. తొర్రూరు కేంద్రం లో సాహితి హైస్కూల్ లో చదువుకున్న 2005 -2006 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం తొర్రూరు లోని స్థానిక సెయింట్ సావియో స్కూల్స్ లో కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనలతో గత 15 రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకుని సమ్మేళనం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం వివిధ హోదాల్లో ఉన్నటువంటి వారు తోటి స్నేహితులకు ఆపద సమయాలలో అవసరాలకు అనుకూలంగా ముందంజలో ఉండేలా స్నేహభావాన్ని చాటాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యం

### ఈ దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా సజీవంగానే ఉంటుంది

### ఎర్రజెండాతో పెట్టుకుంటే కాలగర్భంలో కలిసి పోతారు

### గబ్బెట గోపాల్ రెడ్డి స్థూపం ఆవిష్కరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



ప్రజా గొంతుక బచ్చన్నపేట :తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ నియోజకవర్గ మొట్టమొదటి శాసనసభ్యులు కామ్రేడ్ గంగసాని (గొబ్బెట) గోపాల్ రెడ్డి స్మారక స్తూపం బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామ చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్మాణం చేశారు. స్థూప ఆవిష్కరించడానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జగ్గుల జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా హాజరై గంగసాని గోపాల్ రెడ్డి స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం గోపాల్ నగర్ చౌరస్తా నుండి బచ్చన్నపేట చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ సెంటర్ వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగ సభకు గోపాల్ నగర్ శాఖ కార్యదర్శి పర్వతం నరసింహులు అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడుతూ నాడు సాగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో గోపాల్ రెడ్డి కీలక భూమిక పోషించి ఎర్రజెండా నాయకత్వంలో తెలంగాణ ప్రాంతంలో భూస్వాముల భూములు నుండి పది లక్షల ఎకరాల భూమిని అంచిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు. గోపాల్ రెడ్డి ఆంధ్రమహా సభలో సభ్యునిగా ఉండి ఈ బచ్చన్నపేట ప్రాంతంలో ఇళ్ల స్థలాలు,సాగు భూములు పంచి పెట్టిన గొప్ప మహానేత గోపాల్ రెడ్డి అన్నారు. జనగామ నియోజకవర్గానికి మొట్టమొదటి శాసనసభ్యులుగా ఎన్నికై జనగామ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలు అందించినటువంటి గొప్ప త్యాగ సీలి గోపాల్ రెడ్డి అన్నారు. ఈ దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా ప్రజల కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే



ఉంటుందన్నారు. ఎర్రజెండాతో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. రాబోవు కాలం అంతా ఎర్ర జెండా రాజ్యమే అని వారన్నారు. ఆనాటి అమరవీరుల త్యాగాలను వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించడం కోసమే ఇలాంటి స్తూపాలు నెలకొల్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అడవి సంపదను బిజెపి ప్రభుత్వం ఆదానే అంబానీలకు కట్టబెట్టి ప్రయత్నంలో ఆదివాసులపై అకారణంగా కాల్పులు జరుపుతూ ఎన్కౌంటర్ పేరుతో గిరిజనులపై ఆదివాసులను పొట్టన పెట్టుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని ఆదివాసుల భూములను రక్షించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, రాపర్తి రాజు,ఇర్రి అహల్య,బొట్ల శేఖర్,బచ్చన్నపేట మండల ఇన్చార్జి సుంచు విజేందర్ , జోగు ప్రకాష్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, ఎండి షబానా, గుండె బోయిన రాజు, రావుల రవీందర్ రెడ్డి, అన్న బోయిన రాజు, తాడెం రాములు, భైరగొని బల రాములు ఎంజ ఎల్లయ్య, మన్నే లక్ష్మి కల్పన రామగళ్ళ అశోక్ కడకంచి బాలరాజ్, గంధ మల్ల మనోహర్ గంధ మల్ల నరసింహ స్వామి, కనకయ్య రవి బాలరాజు కర్రే రాములు అన్నబోయిన శీను రాజేశ్వరి పొన్నాల రాజవ్వ చొక్కామ్ సులోచన తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి మహిళల సత్తా దేశానికే ఆదర్శం:

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రధాని నరేంద్ర మోదీ ప్రసిద్ధి గాంచిన మన్ కీ బాత్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా మహిళలు ప్రత్యేకంగా ప్రస్తావించబడ్డారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించడంలో సంగారెడ్డి మహిళలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు.ముఖ్యంగా డ్రోన్ సాంకేతికతను అత్యుత్తమంగా వినియోగిస్తున్న జిల్లాగా సంగారెడ్డిని ప్రస్తావించారు.దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వ్యవసాయ డ్రోన్ల వినియోగాన్ని సంగారెడ్డి మహిళలు పెద్ద సంఖ్యలో స్వీకరించడం విశేషమని ఆయన కొనియాడారు. పురుగుల మందుల పిచికారీ, ఫలితాల విశ్లేషణ వంటి వ్యవసాయ కార్యకలాపాల్లో ఈ డ్రోన్ల వాడకం గణనీయమైన మార్పును తీసుకొచ్చిందని మోదీ తెలిపారు. దేశంలో మొదటిసారిగా మహిళల ఆధిక్యంతో డ్రోన్ల వినియోగం జరుగుతున్న జిల్లా సంగారెడిగా గుర్తింపు పొందడం అభినందనీయమని అన్నారు.

## సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర




శేరిలింగంపల్లి ప్రతినిధి మే 25 : శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్, గోపినగర్ లలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి అనంతరం డ్రైనేజీ పలు సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్పొరేటర్ గారి దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ ను తొలగించి క్రమబద్ధంగా అమర్చుటకై సంబంధిత ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పొరేటర్ . అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్, మహేష్ చారీ, వీరేందర్, జనార్దన్, చంద్రయ్య, శంకరయ్య, సైదులు, దస్తగిరి, ఇమ్రాన్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.